716) అఠాణ

ప॥ అతడెవ్వాడు చూపరే అమ్మలాల। ఏతుల నాడేటి కృష్ణుడీతడే కాడుగదా॥

చ॥ కందువ దేవకి బిడ్డగనె నట నడురేయి। అందియశోదకు గొడుకైనాడుట।
నందాడించి పూతకిచంటి పాలుదాగెనట। మందల ఆవులగాచి మలసెనట॥

చ॥ మంచిబండి దన్నెనట ముద్దులు విరిచెనట। ఇంచుకంతవేల గొండయెత్తి నాడుట।
మంచాలపై గొల్లెతలమానాలు చేకొనెనట। మించుల బిల్ల గోలివట్టి మెరసెనట॥

చ॥ కాళింగుని మెట్టెనట కంసుబొరిగొనెనట। పాలించి సురల జేపట్టెనట।
యీలీల వేంకటాద్రి నిరవైనదేవుడట। యేలెనట పదారు వేలింతుల నిందరిని॥